క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



ఈఓకు నగదు అందజేస్తున్న దాత కాంచన వెంకటగిరి

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని వసంతపేట కాలనీకి చెందిన రఘు కుమారుడు కాంచనవెంకటగిరి రూ. 63,500 విరాళాన్ని ఈఓ రామాజన్‌కు ఆదివారం అందజేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం దాత కుటుంబ సభ్యులను సన్మానించి తీర్థప్రసాదాలు అంజదేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్

డోన్: సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాల సభ్యులకు ఆదివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్ అందజేశారు. పట్టణానికి చెందిన బొమ్మన రామసుబ్బారెడ్డి కుటుంబానికి రూ.3లక్షలు, ఐజ లలిత కుటుంబానికి రూ.1.4లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, నాయకులు వంశి, కుళ్లాయి, కమలాపురం మధులు పాల్గొన్నారు.

త్వరలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం



కొలతలు వేస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

డోన్: డోన్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు త్వరలోనే తొలిగిపోనున్నాయి. పట్టణ నడిబొడ్డున ఉన్న కర్నూలు, నంద్యాల రైల్వే గేట్ల కింద రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం పనులకు ఇటీవల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసిన సంగతి తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.12కోట్లు రైల్వేశాఖ వాటాగా మరో రూ.12కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి చైర్మన్ రాజేష్, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీఈ రసూల్, ఆర్అండ్‌బీ జేఈ శ్రీకాంత్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, కౌన్సిలర్ దినేష్‌గౌడ్ సమక్షంలో ఆర్అండ్‌బీ అధికారులు కొలతలు వేశారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

బేతంచెర్ల: పట్టణానికి చెందిన లావణ్యకు అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన పార్థసారథి రెడ్డి తో ఈ ఏడాది జూన్ నెల వివాహం జరిగింది. కొంత కాలంగా భర్త పార్థసారధి రెడ్డి, అత్త శివలక్షమ్మ, మామ సూరారెడ్డి, అన్న వెంకటేశ్వర్‌రెడ్డి అదనపు కట్నం కోసం లావణ్యను వేధింపులకు గురిచేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ ఆదివారం తెలిపారు.

బేతంచెర్ల: పట్టణానికి చెందిన అఖిక 2022 డిసెంబర్ నెలలో అనంతపురం జిల్లా, గార్లదిన్నె మండలం అగ్రహారం గ్రామానికి చెందిన ధనుంజయతో వివాహం జరగింది. ఈక్రమంలో భర్త ధనుంజయతో పాటు అత్త మల్లేశ్వరి, మరుదుళ్ల వంశీ, మహేష్, భార్య శ్రావణి అఖిలను అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

వయోవృద్ధులను గౌరవించాలి



వయోవృద్ధులను సత్కరించిన దృశ్యం

డోన్ : వయోవృద్ధులను ప్రతిఒక్కరూ గౌరవించాలని ఆర్డీఓ వెంకటరెడ్డి అన్నారు. వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ముగ్గురు వృద్ధులను సన్మానించారు. ఆర్డీఓతోపాటు తహసీల్దార్ విద్యాసాగర్ వృద్ధులకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ వృద్ధాప్యం ప్రతిఒక్కరూ అనుభవించాల్సిందేనన్నారు. ఎంతో కష్టపడి పెద్దచేసిన వృద్ధులను మరువకూడని, గౌరవంగా చూసుకోవాలని చెప్పారు.

కొలిమిగుండ్ల: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురష్కరించుకొని రెవెన్యూ సిబ్బంది ఆదివారం పలువురు వృద్ధులను సన్మానించారు. కల్వటాలకు చెందిన గువ్వల రామసుబ్బారెడ్డితో పలువురుకి వీఆర్వో రామసుబ్బయ్య, వీఆర్ఏ రమణయ్య తదితరులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

పేదల సొంతింటి కల సాకారం!

- జగనన్న లేఅవుట్లలో పూర్తి కావస్తున్న ఇళ్ల నిర్మాణాలు
- వెంటనే లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్న బిల్లులు
- సొంతింట్లో చేరిన పలువురు లబ్ధిదారులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు



ప్యాపిలి లే అవుట్‌లో పూర్తయిన ఇళ్లు



ప్యాపిలిలో జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలు

ప్యాపిలి: పేదల సొంతింటి కల సాకారం అవుతుంది. సొంతిళ్లు నిర్మించుకోవాలన్న పేద, మధ్యతరగతి కుటుంబాల కోరిక నెరవేరుతోంది. జగన్న కాలనీల్లో ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కాదు..ఊళ్లు అని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన మాటలు అక్షరసత్యాలుగా నిలుస్తున్నాయి. దశాబ్దాలుగా అద్దె ఇళ్లలో జీవించిన పేదలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సహకారంతో రెట్టించిన ఉత్సాహంతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. ఇళ్ల బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరువుతుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. దశలవారీగా అందాల్సిన బిల్లుల విషయంలో ఏమాత్రం జాప్యం లేకపోవడంతో లబ్ధిదారులు చెకచెకా పనులు పూర్తి చేసుకుంటున్నారు. 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు'లో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. జగన్న కాలనీల్లో ప్రభుత్వమే పేదలకు 1. 5 సెంటు స్థలం ఉచితంగా ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.1,80,000 ఇస్తోంది. ప్యాపిలి మండలంలో 9 గ్రామాల్లో లేఅవుట్లు ఏర్పాటు చేసి 830 మందికి పట్టాలు అందజేశారు. వాటిలో 528 ఇళ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే 167 ఇంటి నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు వాటికి అన్ని దశల బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇప్పటి వరకు బీబీఎల్, బీఎల్, ఆర్ఎల్, ఆర్‌సీ తదితర దశల్లో లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 16,61,28,314 జమ అయ్యాయి.

ఇళ్లు కాదు...ఊళ్లే

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లుగా జగనన్న కాలనీలు ఇప్పుడు కొత్త ఇళ్లతో ఊళ్లను తలపిస్తున్నాయి. ఆయా కాలనీల్లో నీటి, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు కల్పించడంతో గ్రామ శివారు ప్రాంతంలో మరోఊరు వెలసిందన్నట్లుగా ఉంది. కొత్తగా వెలసిన గృహాలతో ఆయా గ్రామాలకు కొత్త శోభ సంతరించుకుంది. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తయిన వెంటనే కొత్తింట్లోకి చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటికే కొత్తింట్లో చేరిన లబ్ధిదారులు దశాబ్దాలుగా పీడిస్తున్న అద్దె బాధలు తప్పిపోయాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకుల ద్వారా రుణాలు

జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించింది. పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు బ్యాంకు రుణాలు రూ.35 వేల నుంచి రూ. 1 లక్ష వరకు ఇప్పించే ఏర్పాటు చేసింది. స్త్రీనిధి, ఉన్నతి, జగనన్న తోడు వంటి పథకాల ద్వారా కూడా ఇంటి నిర్మాణానికి రుణాలు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అందిస్తున్నారు.

నెలకు రెండు వేలు అద్దె చెల్లించా



నాకు సొంతిళ్లు లేకపోవడంతో అద్దె ఇంట్లో గడిపాను. నెలకు రూ. 2 వేలు అద్దె చెల్లించలేక ఇబ్బందులకు గురయ్యాను. ఇంటి నిర్మాణం చేస్తుండగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నాకు ఇంటి బిల్లులు మంజూరు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన రూ. 1,80,000కు అదనంగా రూ. 3 లక్షలు కలుపుకుని ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నా. నెల రోజుల క్రితమే కొత్తింట్లో చేరాను. ఇప్పుడు ప్రతి నెలా అద్దె చెల్లించాల్సిన బాధలు తప్పాయి. – చెవిటి శ్రీనివాసులు, ప్యాపిలి

జగనన్నకు రుణపడి ఉంటాం



సొంతంగా ఇళ్ల నిర్మించుకోవాలన్న కల ఇక నెరవేరదు అనుకున్నా. సీఎం జగనన్న మాలాంటి పేదలను దృష్టిలో ఉంచుకుని స్థలం ఉచితంగా ఇవ్వడమే గొప్ప విషయం. అంతే కాకుండా ఏకంగా ఇంటి నిర్మాణానికి కూడా మాకు ఆర్థికంగా అండగా నిలిచారు. నా ఇంటి నిర్మాణానికి రూ. 91 వేలు జమ అయ్యాయి. సిమెంటు, ఇసుక, స్టీలు ఉచితంగా ఇచ్చారు. ఇళ్లు కట్టడం దాదాపు పూర్తయింది. త్వరలోనే కొత్తింట్లో చేరుతాం. జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. – ఖతీజా, ప్యాపిలి

త్వరలోనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తాం



మండలంలోని 9 లే అవుట్లలో ఇంటి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. బిల్లుల విషయంలో అపోహ ఉన్న లబ్ధిదారులకు అవగాహన కల్పించి వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నాం. జియో ట్యాగింగ్ పూర్తి చేసిన వెంటనే బిల్లులు పడుతున్నాయన్న నమ్మకం లబ్ధిదారులకు కలిగింది. మిగిలి ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తాం. ప్రస్తుతం లే అవుట్లలో ఇంకుడు గుంతలు తవ్విస్తున్నాం. ఇంకుడు గుంతలకు అదనంగా రూ. 6 వేలు మంజూరు చేయిస్తున్నాం. – వెంకటేష్, ఏఈ, హౌసింగ్

75 శాతం లబ్ధిదారులకు రుణాలు ఇప్పించాం



ప్యాపిలి మండలంలో జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరైన వారిలో దాదాపు 75 శాతం మందికి ఇంటి నిర్మాణానికి అవసరమైన రుణాలు ఇప్పించాం. ఇంకా రుణాలు తీసుకోని వారు ఉంటే మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సంప్రదిస్తే అర్హత మేరకు రుణాలు ఇప్పిస్తాం. అయితే సదరు మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉండాలి. సంబంధిత గ్రూపు పొదుపు రుణాలు తీసుకుని ఆరు నెలలు దాటి ఉండాలి. – కృష్ణమూర్తి, ఏపీఎం

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల కింద జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. గుళ్లదూర్తి సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

సంజామల: మండలలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం విద్యుత్ సబ్ స్టేషన్ల ఫీడర్ల పరిధిలోని విద్యుత్ సరఫరా వేళలను వివరించారు. ఆల్వకొండ, ముక్కమల్ల, వసంతాపురం, ఎగ్గోని, కానాల, అక్కం పల్లె, గిద్దలూరు, లింగందిన్నె ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరుకు విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

బనగానపల్లె రూరల్ : స్థానిక జిల్లా పరిషత్‌బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం పీఆర్‌టీయూ బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణానిధిమూర్తి, జిల్లా అధ్యక్షుడు క్రిష్టారెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు విజయరావు,జగదీష్‌బాబు, రామపుల్లారెడ్డి హాజరయ్యారు. పీఆర్‌టీయూ బనగానపల్లె మండల అధ్యక్షుడిగా ముకుందరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దస్తగిరి, అవుకు మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్‌రఫీ, కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడిగా రంగస్వామి, ప్రధాన కార్యదర్శిగా బాల మద్దిలేటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురంలో పరిసరాలు శుభ్రం చేస్తున్న ఎంపీపీ, నాయకులు



అవుకులో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



పసుపల గ్రామంలో వీధులను శుభ్రపరుస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆరోగ్య, వైద్య సిబ్బంది పరసరాలు శుభ్రం చేశారు. ఆర్ఎస్ రంగాపురంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి సభ్యులు మూర్తుజావలి, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ పరిసరాలు శుభ్రం చేశారు. అదేవిధంగా పట్టణంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ చింతల నాగిరెడ్డి, మధులు శేషారెడ్డి పార్కు చుట్టు ఉన్న చెత్తచేదారాన్ని తొలగించారు. పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని, ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ప్యాపిలి : స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో జెడ్పిటీసీ బోరెడ్డి శివరామిరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి తదితరులు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ బాలకృష్ణ,పంచాయితీ కార్యదర్శి శివకుమార్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు జంగం చంద్రశేఖర్, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నిజాం తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకులో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించారు. స్వచ్ఛ అవుకుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

బనగానపల్లె రూరల్ : ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఎస్ జనార్థన్‌రెడ్డి సూచించారు. ఆదివారం స్వచ్ఛతహీ కార్యక్రమంలో భాగంగా పసుపల గ్రామంలో ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్‌వీ సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కుళ్లాయి,రామాంజనేయులు,నాగలింగప్ప,రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సంజామల సర్కిల్ రోడ్లను శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

సంజామల: మండల కేంద్రం సంజామలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి పాత పోలీస్ స్టేషన్ సర్కిల్ వరుకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారులలో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగకుమార్,సర్పంచ్ గుండం రాజేశ్వరమ్మ, ఈఆర్డీఓ పాపరాయుడు, పంచాయితీ కార్యదర్శి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడీ వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లిం కుటుంబాలు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బీసీ కాలనీ వాసులు

బనగానపల్లె : బనగానపల్లె పట్టణం బీసీ కాలనీకి చెందిన 30 ముస్లిం మైనార్టీ కుటుంబాలు టీడీపీ నివీడీ ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీసీ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని పార్టీలో చేరినవారికి వైఎస్సార్‌సీపీ కండవ కప్పిసాదారంగా ఆహ్వానించారు. కాలనికి చెందిన షేక్షావలి, షాషావలి, మహమ్మద్‌హుస్సేన్, హుస్సేన్‌వలి, ముక్తియార్‌వలీ గౌస్, హమీద్, రషీద్, హుస్సేన్ వలి, షేక్‌మహబూబ్‌వలి, మహమ్మద్‌రఫీ కార్పెంటర్ అలీ, ఖాజాహుస్సేన్, అబ్దుల్‌ఆకాని, బాషా ఇబ్రహీం, మక్బుల్, మద్దయ్య, పక్కిరయ్య, నాగ రాజు, రత్నమయ్య, వలిబాషా, హాజీవలి, అజీమ్ ఇమాం హుస్సేన్, కొత్తపల్లి హుస్సేన్‌బాషా, అబ్దుల్లా మరి కొందరు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, బనగానపల్లెలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పట్టణాన్ని అన్నివిధాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రూ.30లక్షలతో ఈద్గా కంపౌండ్‌వాల్ నిర్మించడం జరిగిందన్నారు. రూ.69లక్షలతో మాసుంబాషా దర్గా వద్ద శ్మశానవాటికకు ప్రహరీ చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. రూ.40లక్షలతో చేపట్టిన షీయా మతస్తులకు ఇబాదత్‌ఖానా నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు.కార్యక్రమంలో అవుకు, బనగానపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, న్యాయవాది అబ్దుల్‌ఖైర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అబ్దుల్‌ఫైజ్, అత్తార్‌జాహేద్‌హుసేన్, మహబూబ్‌వలి, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు నీలిశ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, రైతు సంఘం నాయకులు శివరామిరెడ్డి, బండిబ్రహ్మనందరెడ్డి, శంకర్‌రెడ్డి, దేవుడు సురేష్, అంబటిరవికుమార్‌రెడ్డి, పి కృష్ణ, అత్తార్‌అఖిల్ హుస్సేన్, నాగరాజు, ఖానిక్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

బేతంచెర్ల: మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తోట వెంకట రెడ్డి భార్య మాదమ్మ పొలంలో పనిచేస్తుండగా ఆదివారం పాము కాటుకు గురై మరణించింది. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి గ్రామానికి వెళ్లి మాదమ్మ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మద్యం దుకాణాల తనిఖీ

సంజామల/కొలిమిగుడ్ల: కొలిమిగుండ్ల, సంజామల మండలాలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆదివారం ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. బెలుం, కొలిమిగుండ్ల, అక్కిరెడ్డిపల్లె, ఆకుమల్ల గ్రామాలలోని ప్రభుత్వ మద్య దుకాణాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. క్రాస్ చెకింగ్‌లో భాగంగా తనిఖీ చేశామని ఎక్సైజ్ ఎస్ఐ నారయణ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ క్రిష్ణయ్య, కానిస్టేబుల్ అయ్యప్ప, కుమార్ తదితరులు పాల్గోన్నారు.



ఆకుమల్లలోని మద్యం దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న తిరుమల రెడ్డి

డోన్ టౌన్ : మండల పరిధిలోని తిరునాంపల్లెకి చెందిన బసిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు హరినాథరెడ్డికి మెదడులో నీరు చేరి చూపు మందగించింది. దీంతో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. డోన్ సింగిల్ విండో చైర్మన్ తిరునాంపల్లె తిరుమల రెడ్డి విషయాన్ని మంత్రి బుగ్గన దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఈ మేరకు మంజూరైన రూ.1.30 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం తిరుమల రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, గోపాల్‌రెడ్డి, గిడ్డారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాందాసు, మధుసూధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఠంచన్‌గా పింఛన్ పంపిణీ



కోవెలకుంట్ల :కంపమల్లలో లక్ష్మినరసమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గురుప్రతాప్

కోవెలకుంట్ల: 'వైఎస్సార్ పింఛన్ కానుక' పథకం ద్వారా లబ్ధిదాలకు అక్టోబర్ నెల పింఛన్ ఠంచన్‌గా అందాయి. కోవెలకుంట్ల మండలంలోని 17 గ్రామ పంచాయితీల్లోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెలకు సంబంధించి 6,082 వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, చేనేత, తదితర పింఛన్‌లు ఉన్నాయి. ఆయా గ్రామ వలంటీర్లు ఆదివారం లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి 5,100మందికి అందజేసి తొలిరోజే 83శాతం సాధించినట్లు ఎంపీడీఓ సయ్యదున్నీసా పేర్కొన్నారు.

బనగానపల్లెరూరల్ : మండలంలో వైఎస్సార్ పింఛన్‌కానుక లబ్ధిదారులకు ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆయా గ్రామాల్లో వలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకొని పింఛన్‌మొత్తం లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో వివిధ రకాల పింఛన్లు మొత్తం 12,751 మంది లబ్ధిదారులు ఉండగా రాత్రి 6 గంటల వరకు 10,233 మంది లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని బయోమెట్రిక్ ద్వారా వలంటీర్లు లబ్ధిదారులకు అందజేశారు. 80.25 శాతం పంపిణి పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు.

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో వైఎస్సార్ పింఛన్ కానుకను వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి పంపిణీ చేశారు. సెలవు దినం అయినా పింఛన్ అందజేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



నందివర్గం గ్రామంలో దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మహమ్మద్‌జాఫర్



ఎం.పేండేకల్లులో పింఛన్ అందుకున్న వృద్ధులు

ఆటో డ్రైవర్‌కు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ఆటో డ్రైవర్లు



మసీద్‌లో బోరువద్ద ఫాతెహాలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్ : ఆటో డ్రైవర్లకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని, పాదయాత్ర సందర్భంగా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన మాట ప్రకారం వరుసగా ఐదవ ఏడాది వాహన మిత్ర పథకం కింద సొంత ఆటో ఉన్న డ్రైవర్లకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో వాహనమిత్ర లబ్ధిదారులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేను ఆటో డ్రైవర్లు గజమాలతో సత్కరించారు. ముందుగా ఆటో డ్రవర్లు తమవాహాలతో పెట్రోల్ బంకు జీఎం టాకీస్, పోటీ శ్రీరాములు విగ్రహం మీదుగా ఉన్నత పాఠశాల క్రీడామైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఏడాదికి రూ.10 వేల ప్రకారం ఐదు సంవత్సరాల్లో రూ.50వేల ప్రకారం సొంత ఆటో, లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్‌కు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వారికి ట్యాక్స్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా వాహన బీమాతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ మంజూరులో ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలన్నా, ప్రజల వద్దకే పాలన కొనసాగాలన్నా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరెడ్డి, షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరులు కాటసాని ప్రసాదరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి వాహన మిత్ర పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివరామిరెడ్డి, ముస్లిం మైనార్టీనాయకులు ఎవరెస్టుబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహేష్,బండి బ్రహ్మానందరెడ్డి, లారీ కరీం, రోటో తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌లో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే

బనగానపల్లె: పట్టణంలోని బీసీ కాలనీలోని మాసుంబాషా ఖాద్రీ మసీద్‌లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సొంత నిధులు వేయించిన బోర్‌ను ఆదివారం మసీద్ పెద్దలతో కలిసి ఫాతెహాలు సమర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీద్‌కు సంబంధించి రూముల ఏర్పాటుకు తనవంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని సోదరుడు కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు రసూల్, గౌస్‌పీర్, షేక్షావలి, మహమ్మద్‌హుస్సేన్, ముక్తార్‌వలి, దస్తగిరి, సంటెన్న, నాగమయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కాటసాని

బనగానపల్లె : మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామిదేవస్థానంలో రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం పరిశీలించారు. కోటితో సీసీ రోడ్లు, రూ.30లక్షలతో టాయిలెట్స్, రూ.20లక్షలతో చేపట్టిన డివైడర్స్, సెంట్రల్‌లైటింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. అంతకు ముందు ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, యామపుల్లారెడ్డి, మనోహర్‌రెడ్డి, మల్లేష్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.